## సైనిక్ స్కూల్స్‌లో ప్రవేశానికి 16 వరకూ గడువు

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం

అఖిల భారత సైనిక్ పాఠశాలల్లో 2024-25 విద్యా సంవత్సరంలో 6వ తరగతి, 9వ తరగతుల్లో ప్రవేశానికి దరఖాస్తు చేసుకునేందుకు ఈ నెల 16 వరకూ గడువు ఉందని డిఇఒ అబ్రహాం సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. వెబ్ సైట్ www.nta.ac.in/ https://exams.nta.ac.in/AISSEE/ వెబ్‌సైట్లలో దరఖాస్తు చేసుకోవాలన్నారు. 2024 మార్చి 31 నాటికి 10 నుంచి 12 ఏళ్లలోపు వారు ఆరో తరగతికి దరఖాస్తు చేసుకోవాలన్నారు. 9వ తరగతిలో ప్రవేశాలకు 2024 మార్చి 31 నాటికి 13 నుంచి 15 ఏళ్ల మధ్య వయస్సు కలిగి ఉండాలన్నారు. పరీక్ష రుసుము జనరల్, రక్షణ సిబ్బంది, మాజీ సైనికోద్యోగి, ఒబిసిలకు రూ.650, ఎస్‌సి, ఎస్‌టిలకు రూ.500గా నిర్ణయించారన్నారు. జనవరి 21న పరీక్ష ఉంటుందన్నారు. అదనపు సమాచారం కోసం వెబ్‌సైట్‌ను సందర్శించాలన్నారు.

# ఆటంకాలెన్నో..!

- ఆడుదాం..ఆంధ్రా'కు మైదానాల కొరత
- అందుబాటులో ఉన్నవాటిలోనూ అరకొర సదుపాయాలే
- వెంటాడుతున్న నిధుల సమస్య

ప్రజాశక్తి- రాజమహేంద్రవరం ప్రతినిధి

రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన 'ఆడుదాం-ఆంధ్రా'కు ఆటంకాలు ఎదురవుతున్నాయి. ఈ నెల 15వ తేదీ నుంచి ఫిబ్రవరి 3వ తేదీ వరకూ ఈ పోటీలు జరగనున్నాయి. ఓ వైపు మైదానాల కొరత ఉండగా.. మరోవైపు క్రీడల నిర్వహణకు నిధుల సమస్య వెంటాడుతోంది. వైసిపి పాలనలో వ్యాయామ విద్య అటకెక్కింది. రాష్ట్ర ప్రభుత్వం క్రమబద్ధీకరణ పేరుతో వ్యాయామ ఉపాధ్యాయ పోస్టులను తగ్గించింది. మరోవైపు క్రీడా వికాస కేంద్రాలను పక్కన పెట్టేసింది. జాతీయ, రాష్ట్రస్థాయి క్రీడల్లో రాణిస్తున్న క్రీడాకారులకు ప్రోత్సాహకాలు కరువయ్యాయి. 'నాడు-నేడు' పేరిట పాఠశాలల రూపురేఖలు మార్చుతున్నట్టు ప్రకటించినా.. ఆ కార్యక్రమంలో క్రీడా మైదానాల అభివృద్ధికి ప్రాధాన్యం ఇవ్వలేదు. నాలుగున్నరేళ్లుగా మైదానాలను పట్టించుకోలేదు. ఈ నేపథ్యంలో ఇప్పుడు మైదానాల కోసం దిక్కులు చూడాల్సిన పరిస్థితి నెలకొంది.

చిత్తడిగా మారిని రాజమహేంద్రవరంలో మున్సిపల్ స్టేడియం

జిల్లాలో వివిధ ప్రాంతాల్లో 365 క్రీడా మైదానాలను ఎంపిక చేశామని అధికారులు చెబుతున్నారు. ఇటీవల కాలంలో ఎక్కడా క్రీడా మైదానాల అభివృద్ధి జరగలేదు. పైగా ఇటీవల తుపాను వల్ల కురిసిన వర్షాలకు మైదానాలన్నీ చిత్తడిగా మారాయి. కొన్ని కళాశాల, పాఠశాల మైదానాల్లో నేటికీ నీరు నిలిచే ఉంది. వాతావరణం కూడా అంత అనుకూలంగా లేదు. అడపాదడపా వర్షాలు కూడా పడుతున్నాయి. ఈ నేపథ్యంలో ఆడుదాం ఆంధ్ర పోటీలు ఎలా జరుగుతాయోననే అనుమానం కలుగుతోంది. షటిల్ వంటి ఆటలకు ఇండోర్ స్టేడియంలు కావాల్సి ఉంది. జిల్లాలో ప్రయివేటు ఇండోర్ స్టేడియంలు తప్ప ప్రభుత్వ తరుపున ఎక్కడా లేవు.

ఆడుదాం ఆంధ్రకు 13 సాయంత్రంతో రిజిస్ట్రేషన్ ప్రక్రియ ముగియనుంది. గత నెల 27న రిజిస్ట్రేషన్ ప్రక్రియ ప్రారంభం కాగా డిసెంబరు ఒకటో తేదీ నాటికి రిజిస్ట్రేషన్ ప్రక్రియ మందకొడిగా సాగింది. ఈ నేపథ్యంలో జిల్లా ఉన్నతాధికారులు ప్రణాళికలు రూపొందించిన సచివాలయాల వారీగా లక్ష్యాలను నిర్ధేశించారు. జిల్లాలో 512 సచివాలయాల్లో 1,16,736 మంది క్రీడాకారులు, ఆ పోటీలను తిలకించేందుకు ప్రేక్షకులు రిజిస్ట్రేషన్ ప్రక్రియకు సంబంధించి ఈ నెల ఒకటో తేదీ నాటికి 9,370 మంది రిజిస్ట్రరు అయ్యారు. రిజిస్ట్రేషన్ ప్రక్రియకు సచివాలయాల సెక్రటరీలపై తీవ్రమైన ఒత్తిడి తీసుకొచ్చినా ఫలితాలు ఆశించిన స్థాయిలో రాలేదు.

క్రికెట్, వాలీబాల్, కబడ్డీ, ఖోఖో పోటీలలో గెలుపొందిన వారికి నియోజక వర్గం స్థాయిలో రూ.35 వేలు, రూ.15 వేలు, రూ.5 వేలు ప్రథమ, ద్వితీయ తతీయ బహుమతులుగా అందించనున్నారు. జిల్లా స్థాయిలో రూ.60 వేలు, రూ.30 వేలు, రూ.10 వేలు, రాష్ట్ర స్థాయిలో రూ.5 లక్షలు, రూ.3 లక్షలు, రూ.2 లక్షలు బహుమతులుగా అందించనున్నారు. బాడ్మింటన్ పోటీలలో గెలుపొందిన వారికి నియోజక వర్గం స్థాయిలో రూ.20 వేలు, రూ.10 వేలు, రూ.5 వేలు ప్రథమ, ద్వితీయ తతీయ బహుమతు లు అందించనున్నారు. జిల్లా స్థాయిలో రూ.35 వేలు, రూ.20 వేలు, రూ.10 వేలు, రాష్ట్ర స్థాయిలో రూ.2 లక్షలు, రూ.1 లక్ష, రూ.50 వేలు బహుమతులు అందించనున్నారు. ఇంతవరకూ బాగానే ఉన్నా..

ఆటల నిర్వహణకు మైదానాలతో పాటు సరైన సౌకర్యాలు లేక అధికారులు ఆందోళన చెందుతున్నారు. ఉపాధిహామీ నిధులతో క్రీడా మైదానాలను గతంలో అభివద్ధి చేశారు. వైసిపి అధికారంలోకి వచ్చిన తర్వాత వాటిని పట్టించుకున్న దాఖలాలు లేవు. ఈ నేపథ్యంలో సచివాలయ కార్యదర్శులు, ఇంజనీరింగ్ అసిస్టెంట్‌లకు గుర్తించిన ప్రైవేట్ స్థలాల్లో ఆటల నిర్వహణకు కసరత్తు జరుగుతోంది. ప్రస్తుతం ఉన్న క్రీడా మైదానాలు అధ్వానంగా ఉన్నాయి. వీటిని బాగు చేయాలని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లారు. దీంతో క్రీడా మైదానాల అభివద్ధికి నిధులు సర్దుబాటు చేయాలని పట్టణాల్లో కమిషనర్లకు, మండలాల్లో ఎంపిడిఒలకు ఆదేశాలిచ్చారు. పంచాయతీల్లో ఖాతాలు ఖాళీ కావడంతో.. ఎలా నిధులు సమకూర్చాలో తెలియక అధికారులు తలలు పట్టుకుంటున్నారు. మరోవైపు మైదానాల భారం స్థానిక సంస్థలపై పడుతుండడంతో సర్పంచ్‌లు ఆందోళన చెందుతున్నారు.

### జిల్లాలో 365 క్రీడా మైదానాలు ఎంపిక

జిల్లాలో ప్రభుత్వ, ప్రయివేటు క్రీడా మైదానాలను 365 ఎంపిక చేసాం. ఇంకా 148 క్రీడా మైదానాల అవసరము ఉంది. 14వ తేదీ సాయంత్రానికి అవకాశం ఉన్న మేరకు ప్రయత్నం జరుగుతుంది. లేనిపక్షంలో రెండు లేక మూడు సచివాలయాల్లో పరిధిలో ఒకే క్రీడామైదానంలో దశలవారీగా పాటల పోటీలు నిర్వహిస్తాము. 13వ తేదీ సాయంత్రానికి రిజిస్ట్రేషన్ ప్రక్రియ పూర్తవుతుంది. 100 శాతానికి పైగా రిజిస్ట్రేషన్ జరిగింది. ఉత్సాహపూరితంగా ఆడుదాం ఆంధ్ర కార్యక్రమాన్ని నిర్వహించనున్నాము.

- ఎంఎం.శేషగిరి, జిల్లా స్పోర్ట్స్ అధికారి

ఆటస్థలంపై స్పందనలో ఫిర్యాదు చేస్తున్న పూర్వవిద్యార్థులు, గ్రామస్తులు

## ఆటస్థలాన్ని రక్షించాలి

- అక్రమ నిర్మాణాలు ఆపాలి
- కళాశాల విద్యార్థులు,గ్రామస్తుల ఆందోళన
- స్పందనలో గ్రామస్తుల ఫిర్యాదు

ప్రజాశక్తి -రాజమహేంద్రవరం రూరల్

రాజమహేంద్రవరం రూరల్ ధవళేశ్వరం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో అక్రమ నిర్మాణాలు ఆపాలని, క్రీడా మైదానాన్ని రక్షించాలంటూ విద్యార్థులు, గ్రామస్తులు ఆందోళనకు దిగారు. అంతేకాకుండా స్పందనలో క్రీడా స్థలాన్ని పరిరక్షించాలంటూ ఫిర్యాదు చేశారు. ఫంక్షన్‌హాలు, కళాశాలను వేరుచేస్తూ కళాశాల క్రీడా మైదానం మధ్యలో కడుతున్న గోడ నిర్మాణం పనులను వారు అడ్డుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. ధవళేశ్వరం గ్రామంలో సుమారు 3 ఎకరాల జలవనరులశాఖ స్థలాన్ని జూని యర్ కళాశాలకు కేటాయించారు. అదే ప్రాంగణంలో మరోవైపు కమ్యూనిటీ హాలు నిర్మించారు. కళాశాల సెలవుదినాల్లో కళ్యాణ మండపంగా ఉపయోగించి ఆ వచ్చిన సొమ్మును కళాశాల అభివృద్ధికి వినియోగించే విధంగా గతంలో నిర్ణయం తీసుకున్నారు. కమ్యూనిటీ హాల్‌ను ప్రస్తుతం కళ్యాణ మండపంగా మార్చేశారన్నారు. మైకులు పెడుతూ తరగతులకు ఇబ్బందులు కలుగజేస్తున్నారు. ఈ కళ్యాణ మండపం అద్దెల ద్వారా వచ్చిన సొమ్ములు సైతం కళాశాల అభివృద్ధికి ఖర్చుచేసిన దాఖలాలు లేవని వారు చెబుతున్నారు. ప్రస్తుతం కొంత మంది కమ్యూనిటీ హాలు బాధ్యతలను తీసుకుని నిధులతో జేబులు నింపుకుంటున్నారని వారన్నారు. కళాశాల మైదానంలో ఒక ఎకరం వరకూ స్థలం విభజించి అడ్డుగా ప్రహరీ నిర్మిస్తున్నారు. దీని వల్ల విద్యార్థులకు క్రీడామైదానం లేకుండా పోయింది. ఒక పక్క ఆడుదాం ఆంధ్రా అంటు ప్రభుత్వం క్రీడలను ప్రోత్సహిస్తుంటే ఇక్కడ మాత్రం ఆడకూడదు ఆంధ్రా అన్నట్టుగా కొంత మంది వ్యవహారం ఉందని వారు విమర్శించారు. ఈ గోడ నిర్మాణం వెనుకు ఉన్నతాధికారులు, రాజకీయ నాయకుల ఒత్తిళ్లు కూడా ఉన్నట్టు సమాచారం. ఎలాంటి ఉత్తర్వులు ఇవ్వకుండా గీత గీసి గోడ కట్టాలని ఉన్నతాధికారి మౌఖిక ఆదేశాలు జారీ చేసినట్టు సమాచారం. వెంటనే ఈ అక్రమ గోడకట్టడాన్ని నిలిపేయాలని, కళ్యాణమండపంగా మార్చిన కమ్యూనిటీ హాజు బాధ్యతలను కళాశాలకు అప్పగించాలని, కమ్యూనిటీ హాలు అద్దెలు రూపంలో వచ్చిన నిధుల వివరాలు వెల్లడించాలని వారు డిమాండ్ చేస్తున్నారు. దీనిపై వారు ప్రిన్సిపల్‌ను ప్రశ్నించారు. కళాశాల ప్రాంగణంలో ఉన్న ఫంక్షన్ హాలు వల్ల విద్యార్థులకు ఎటువంటి అసౌకర్యం కలగకూడదన్న దృష్టితో కలెక్టర్ మాధవీలత ఆదేశాలతో నాడు-నేడు నిధులతో ప్రహరీ గోడ నిర్మాణం చేపట్టామన్నారు. ఈ విషయాన్ని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తామన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు, పూర్వ విద్యార్థులు టి.పాల్సన్, మాజీ వార్డ్ మెంబర్ ఒంటెద్దు స్వామి, తలారి మూర్తి, గుర్రాల వెంకటరావు, బీరా ప్రకాష్, నాళ్ల రమేష్, దూది సాయి, అల్లంపల్లి ముత్యాలు, బండి గోపాలం, యడ్ల మహేష్, యడ్ల. వెంకటేష్, నీలి కోటేశ్వరరావు, సిపిఎం నాయకులు బి.పవన్, ఎస్ఎఫ్ఐ నాయకులు రాజా తదితరులు పాల్గొన్నారు.

## సునీల్ కు డాక్టరేట్ ప్రదానం

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం

స్థానిక ప్రభుత్వ అటానమస్ కళాశాలలో కంప్యూటర్ సైన్స్ విభాగాధిపతి సునీల్‌కుమార్ దువ్వూరికి తిరుపతి శ్రీ వేంకటేశ్వర యునివర్సిటీ డాక్టరేట్‌ను ప్రదానం చేసింది. 'మొబైల్ అడ్‌హక్ నెట్‌వర్క్‌లో ఫాల్ట్ టాలరెంట్ రూటింగ్ ప్రోటోకాల్ కోసం మెషిన్ లెర్నింగ్ ఆధారిత విధానం' అనే అంశంపై ఆయన పరిశోధన చేశారు. ఈ అంశంపై సునీల్ కుమార్ చేసిన పరిశోధనా పత్రాలు 15కి పైగా ఇప్పటికే వివిధ జాతీయ, అంతర్జాతీయ పరిశోధనా పత్రికల్లో ప్రచురితమయ్యాయి. ఒక పేటెంట్ హక్కును కూడా ఆయన పొందారు. ఎస్‌వియులోని కంప్యూటర్ సైన్స్ విభాగంలో ప్రొఫెసర్ ఎస్.రామకృష్ణ నేతత్వంలో ఆయన ఈ పరిశోధన చేశారు. ఈ పరిశోధనకు ఎస్‌వియు ఆమోద ముద్ర వేసింది. సునీల్ కుమార్‌కు డాక్టరేట్ రావడంపై ప్రిన్సిపల్, అధ్యాపకులు అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా డాక్టర్ సునీల్ మాట్లాడుతూ తనను ప్రోత్సహించిన తల్లి దండ్రులకు, కుటుంబ సభ్యులకు, సహ అధ్యాపక బృందానికి కృతజ్ఞతలు తెలిపారు.

## పలు అభివృద్ధి పనులకు ఆమోదం

ప్రజాశక్తి - పెరవలి

మండలంలో పలు అభివృద్ధి పనులకు మండల పరిషత్ సమావేశం ఆమోదం తెలిపింది. సోమవారం మండల పరిషత్ సర్వసభ్య సమావేశం ఎంపిపి కె.సీతారాంప్రసాద్ అధ్యక్షత జరిగింది. ఎంపిడిఒ సింగంశెట్టి రమేష్ పాల్గొన్నారు. ఎంపిపి మాట్లాడుతూ ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకువెళ్లే సందర్భంలో ప్రజా ప్రతినిధులు, అధికారులు సమన్వయంతో వ్యవహరించాలన్నారు. పెరవలి పిహెచ్‌సిపై పలు ఫిర్యాదులు వస్తున్నాయని వైద్యులు పనితీరును సరిదిద్దుకోవాలన్నారు. 2004-25 ఏడాదిలి ఉపాధి నిధులతో చెరువులు పూడికతీత పనులుకు ఆమోదం తెలిపారు. ముక్కామల పంచాయతీ ముత్యాలవారిపాలెంలో రూ.5లక్షలతో ఒసి కమ్యూనిటీ భవనం, పిట్టల వేమవరంలో ఆర్ అండ్ బి రోడ్డు నుంచి పంట బోదు రిటైనింగ్ నిర్మాణనికి, నల్లాకులవారిపాలెంలో సిసి రోడ్డు, కొత్తపల్లి అగ్రహారంలో ఎస్‌సి కమ్యూనిటీ హాలు, ఉసులుమర్రుపాడు ఎస్సీ ఏరియాలో అసంపూర్తిగా ఉన్న ఎస్సీ కమ్యూనిటీ భవనం పూర్తి తదితర పనులకు ఆమోదం తెలిపారు. పలు సమస్యలను సమావేశం దృష్టికి తీసుకొచ్చారు. అనంతరం కార్తీకమాసం ముగింపు సందర్భంగా విందు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జడ్‌పిటిసి సభ్యులు కొమ్మిశెట్టి రామాంజానిచ మండలం అధ్యక్షులు వీరమల్లు సత్యనారాయణ, మండల ఉపాధ్యక్షులు కొమ్మిశెట్టి రాము తదితరులు పాల్గొన్నారు.

# అన్నా క్యాంటీన్లు కొనసాగిస్తాం

- యువగళంలో టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్
- 3 వేల కిలోమీటర్లు మైలురాయిని చేరుకున్న పాదయాత్ర

ప్రజాశక్తి-కాకినాడ ప్రతినిధి

టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ చేపట్టిన యువగళం పాదయాత్ర సోమవారానికి 3 వేల కిలోమీటర్ల మైలు రాయిని చేరుకుంది. తుని నియోజకవర్గం తేటగుంట పంచాయతీలో ఈ మజిలీకి గుర్తుగా అన్నా క్యాంటీన్లు మళ్లీ ప్రారంభిస్తామని లోకేశ్ హామీ ఇస్తూ శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. తేటగుంట విడిది కేంద్రం నుంచి 219 వ రోజు యువగళం పాదయాత్ర ప్రారంభమైంది. 3 వేల కిలోమీటర్లు పూర్తి అయినందున గుర్తుగా తుని యనమల గెస్ట్ హౌస్ వద్ద లోకేష్ పైలాన్‌ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో బాలకష్ణ కుమారుడు నందమూరి మోక్షజ్ఞ, చిన్నల్లుడు భరత్, లోకేష్ కుమారుడు దేవాన్ష్, భార్య బ్రాహ్మణి పాల్గొన్నారు.

తేటగుంట పద్మనాభ ఫంక్షన్ హాలు వద్ద ఆర్ఎంపి డాక్టర్లు వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా లోకేశ్ మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వం వైద్య, ఆరోగ్యరంగాన్ని నిర్వీర్యం చేసిందన్నారు. తాము ప్రత్యేక మెడికల్ బోర్డు ఏర్పాటుచేసి ఆర్ఎంపిలను కమ్యూనిటీ మెడిక్స్‌గా గుర్తించేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. చామవరం గేటు వద్ద కోటనందూరు మండల ప్రజలు ఆయన్ని కలిశారు. సమస్యలను విన్నవించారు. లోకేష్ మాట్లాడుతూ జగన్ పాలనలో ఇరిగేషన్ రంగం పూర్తిగా నిర్వీర్యమైందన్నారు. కొత్తప్రాజెక్టుల మాట ఎలా ఉన్నా ఉన్న ప్రాజెక్టులకు గ్రీజు కూడా పెట్టని పరిస్థితి దాపురించిందన్నారు. టిడిపి అధికారంలోకొచ్చాక తాండవ రిజర్వాయర్‌కు మరమ్మతులు నిర్వహించి, నీటి నిల్వ సామర్థ్యాన్ని పెంచుతామని హామీ ఇచ్చారు. తుని ప్రభుత్వ డిగ్రీ కళాశాల వద్ద పలువురు విద్యార్థులు

కుటుంబ సభ్యులతో కలిసి పాదయాత్ర చేస్తున్న నారా లోకేష్

ఘనస్వాగతం పలికారు. ఎస్. అన్నవరం సాయివేదిక వద్ద కాపు సామాజికవర్గం ప్రతినిధులతో నిర్వహించిన ముఖాముఖి సమావేశంలో లోకేశ్ మాట్లాడారు. జగన్ కాపులను నమ్మించి ద్రోహం చేశారన్నారు. కాపు కార్పొరేషన్‌కు ఒక రూపాయి కూడా కేటాయించలేదన్నారు. మంత్రి రాజా అక్రమాలు మితిమీరాయని, అక్రమాలు, అవినీతిపై విచారణ జరిపి వడ్డీతో సహా మంత్రితో కట్టిస్తామని తెలిపారు. అధికారంలోకొచ్చిన వెంటనే విదేశీ విద్య పథకం అమలు చేస్తామని హామీ ఇచ్చారు. భవన నిర్మాణ రంగ కార్మికులతో మాట్లాడుతూ రాష్ట్రంలో జగన్ అవినీతిదాహం కారణంగా నిర్మాణరంగం కుప్ప కూలిందన్నారు. బినామీ కంపెనీలతో ఇసుకను దోచేసి పొరుగు రాష్ట్రాలకు తరలించి సొమ్ము చేసుకోవడంతో రాష్ట్రంలోని 40లక్షల మంది భవన నిర్మాణ కార్మికులు రోడ్డునపడ్డారన్నారు. భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డు నుండి సుమారు రూ.3వేల కోట్లు దారి మళ్లించి అన్యాయం చేశారన్నారు. పాదయాత్ర మధ్యలో దళిత నాయకులతో మాట్లాడుతూ వైసిపి హయాంలో దళిత మహిళలపై అత్యాచారాల్లో ఎపి మొదటి స్థానంలో ఉందన్నారు. సబ్ ప్లాన్ నిధులు దారిమళ్లించి దళితవాడల్లో అభివృద్ధికి మంగళం పాడారని విమర్శించారు. జగన్ రద్దు చేసిన 27 దళిత సంక్షేమ పథకాలను పునరుద్ధరిస్తామని హామీ ఇచ్చారు. ఎస్‌సి బ్యాక్ లాగ్ పోస్టులు భర్తీ చేస్తామని, ఎస్‌సి కార్పొరేషన్ ద్వారా రుణాలు మంజూరు చేస్తామన్నారు.

**ఉమ్మడి జిల్లాలో ముగిసిన యువగళం**

యువగళం పాదయాత్ర సోమవారం సాయంత్రానికి జిల్లాలో పూర్తయింది. తాండవ బ్రిడ్జి మీదుగా విశాఖ జిల్లా పాయకరావుపేటలోకి ప్రవేశించింది. అక్కడ లోకేశ్‌కు అనకాపల్లి జిల్లా టీడీపీ నాయకులు ఘనంగా స్వాగతం పలికారు. పాయకరావుపేట ఇన్‌ఛార్జి వంగలపూడి అనిత నేతత్వంలో కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఉభయగోదావరి జిల్లాల సమన్వయకర్త ప్రత్తిపాటి పుల్లారావు, పార్టీ నాయకులు కెఎస్ జవహర్, నిమ్మకాయల చినరాజప్ప, సానా సతీష్ బాబు, హరీష్ మాధుర్, జ్యోతుల నవీన్, జ్యోతుల నెహ్రూ, కొండబాబు, యనమల దివ్య, ఆదిరెడ్డి వాసు, బొడ్డు వెంకటరమణ, అయితాబత్తుల ఆనందరావు తదితరులు వీడ్కోలు పలికారు.

వైసిపి జెండాను ఆవిష్కరిస్తున్న ఎంఎల్ఎ జ్యోతుల చంటిబాబు

## వైసిపి హయాంలోనే అభివృద్ధి, సంక్షేమం

ప్రజాశక్తి-గోకవరం

వైసిపి హయాంలోనే అభివృద్ధి, సంక్షేమ జరిగిందని జగ్గంపేట ఎంఎల్ఎ జ్యోతుల చంటిబాబు అన్నారు. సోమవారం తిరుమలాయ పాలెంలో వై ఎపి నీడ్స్ జగన్ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. వైసిపి జెండాను ఆవిష్కరించారు. సచివాలయం వద్ద ఏర్పాటుచేసిన అభివద్ధి కార్యక్రమాల లబ్ధిని తెలిపే డిజిటల్ డిసిప్లే బోర్డును ఆవిష్కరించారు. ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో ఏ ప్రభుత్వం చేయ లేనంతగా అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను వైసిపి ప్రభుత్వం అమలు చేస్తుందన్నారు. తంటికొండలోని జంబుకేశ్వర స్వామి ఆలయం, గోకవరంలోని శివాలయంవెళ్లి ఆలయంలోని శివునికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. కృష్ణునిపాలెంలో గోశాల వద్ద ఏర్పాటుచేసిన అన్న సమరాధన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో జగ్గంపేట మార్కెట్ కమిటీ చైర్మన్ జనపరెడ్డి సుబ్బారావు, సచివాలయల కన్వీనర్ దాసరి రమేష్, వైసిపి మండల కన్వీనర్ పాటి రాంబాబు, నరాల శెట్టి నరసయ్య, దాకారపు దుర్గాప్రసాద్, అంబటి ప్రసన్న, ఎంపిడిఒ కె.పద్మజ్యోతి తదితరులు పాల్గొన్నారు.

## నన్నయలో వికసిత్ భారత్‌పై అవగాహన

ప్రజాశక్తి - రాజానగరం

ఆదికవి నన్నయ యూనివర్సిటీ సెమినార్ హాల్లో వికసిత్ భారత్‌పై అవగాహనా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇన్‌ఛార్జి రిజిస్ట్రార్ ఆచార్య కె.శ్రీరమేష్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో విశ్వవిద్యాలయ అధికారులు, అధ్యాపకులు, ఎన్ఎస్ఎస్ విభాగ వాలంటీర్లు పాల్గొన్నారు. కె.శ్రీరమేష్ దీని కోసం వివరించారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ కో-ఆర్డినేటర్ ఆచార్య వై.శ్రీనివాసరావు, ప్రిన్సిపల్స్ ఆచార్య డి.జ్యోతిర్మయి, డాక్టర్ పి.విజయనిర్మల, డాక్టర్ పి.వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## కిటకిటలాడిన శివాలయాలు

ప్రజాశక్తి - ఉండ్రాజవరం

కార్తీక మాసం చివరి రోజు కావడంతో మండలంలో శివాలయాలు కిటకిటలాడాయి. పలు గ్రామాల్లో మహిళలు ప్రత్యేక పూజలు నిర్వహించారు. పాలంగి రామలింగేశ్వరస్వామి దేవాలయంలో లక్ష బిల్వార్చనలో నిడదవోలు ఎంఎల్ఎ జి.శ్రీనివాస్‌నాయుడు, సుమలత దంపతులు పాల్గొన్నారు. ఆలయ కమిటీ, అర్చకులు ఎంఎల్ఎ దంపతులకు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ పాలాటి యల్లారీశ్వరి, సర్పంచ్ బొక్కా శ్రీనివాస్, దేవస్థానం చైర్మన్ దొడ్డా సూర్యనారాయణ, బొక్కా శివ, పాలాటి శరత్, బసవ ఏసుబాబు నాయుడు, ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులు, దేవాలయ కార్య నిర్వహణ అధికారి ఎం.వి.రామయ్య, తదితరులు పాల్గొన్నారు. వెలగదుర్రులో సర్పంచ్ సాగి పద్మావతి, ఉప సర్పంచ్ రామకృష్ణంరాజు దంపతులు కుంకుమపూజ నిర్వహించారు.

## మంత్రి వనితను కలిసిన ఉప్పులూరి

ప్రజాశక్తి - కొవ్వూరు రూరల్

హోం మంత్రి డాక్టర్ తానేటి వనితను కొవ్వూరు ఎఎంసి చైర్మన్‌గా ఎంపికైన ఉప్పులూరి విజయలక్ష్మి సోమవారం మర్యాదపూర్వకంగా కలిశారు. హోం మంత్రికి పుష్పగుచ్ఛం అందించి కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం నియామక పత్రాలను హోం మంత్రి చేతులు మీదుగా ఆమె అందుకున్నారు. విజయలక్ష్మికి మంత్రి వనిత శుభాకాంక్షలు తెలిపి అభినందించారు. మార్కెటింగ్ కమిటీని మరింత అభివృద్ధి పథంలో నడిపించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజా ప్రతినిధులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

### కార్టూ'నిజం'

నీకంతగా.. దురదగా వుంటే.. వేరే హాస్పిటల్ కెళ్లాల్సింది...!!

# యువ న్యాయవాదులకు ఆర్థిక భరోసా

### 844 మందికి వైఎస్ఆర్ లా నేస్తం నిధుల జమ

### కలెక్టర్ డాక్టర్ కె.మాధవీలత

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం రూరల్

ప్రభుత్వం యువ న్యాయవాదులకు వైఎస్ఆర్ లా నేస్తం పథకం ద్వారా ఆర్థిక భరోసాను కల్పిస్తుందని కలెక్టర్ డాక్టర్ కె.మాధవీలత అన్నారు. కొత్తగా న్యాయవాద వృత్తిలో ప్రవేశించిన యువ న్యాయవాదులకు మొదటి మూడు సంవత్సరాల పాటు నెలకు రూ.5 వేల రూపాయలు చొప్పున ప్రభుత్వం ఆర్థిక సాయాన్ని అందిస్తుందని తెలిపారు. సోమవారం వెలగపూడిలోని సిఎం క్యాంపు కార్యాలయం నుంచి వర్చువల్ విధానంలో 'జగనన్న లా నేస్తం' నిధులను ముఖ్యమంత్రి జగన్ విడుదల చేశారు. కలెక్టరేట్ సమావేశ మందిరం నుంచి కలెక్టర్ మాధవీలత, డిసిసిబి చైర్మన్ ఆకుల వీర్రాజు పాల్గొన్నారు. అనంతరం లబ్ధిదారులకు చెక్కును లబ్ధిదారులకు అందించారు.

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడారు. 2023-24 ఏడాదికి సంబంధించి రెండవ విడతగా జిల్లాలోని 844 మంది న్యాయ వాదులకు ఆరు నెలలకు సంబంధించి రూ.రూ.42.20 లక్షలను వారి బ్యాంకు ఖాతాలకు జమ చేశామన్నారు. వీరిలో 189 మంది ఎస్‌సిలు, 307 మంది బిసిలు, 324 మంది ఒసిలు, 24 మంది ఎస్‌టిలు ఉన్నారన్నారు. డిసిసిబి చైర్మన్ ఆకుల వీర్రాజు మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా 2,807 మంది అర్హులైన జూనియర్ న్యాయవాదులకు నెలకు రూ.5 వేల చొప్పున ప్రభుత్వం సాయం అందిస్తుందన్నారు. ఇప్పటివరకు 6,069 మంది యువ న్యాయవాదులకు ఈ నాలుగున్నరేళ్లలో మొత్తం రూ. 49.51 కోట్లు ఆర్థిక సాయం అందించిందన్నారు. ఈ సందర్భంగా కడియం మండలానికి చెందిన యువ న్యాయవాది అయితంరెడ్డి శిరీష మాట్లాడారు. ప్రభుత్వం అందిస్తున్న సాయం ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. ఆర్థిక చేయూతనిస్తున్న సిఎం జగన్‌కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైసిపి లీగల్ సెల్ జిల్లా అధ్యక్షులు డివివి.త్రినాథ్, కార్యదర్శిపి వివిఎస్‌బి.రాజు, పట్టణ అధ్యక్షులు సుమన్‌పాల్, హితకారిణి సమాజం చైర్మన్ కె.మణికుమారి, కొవ్వూరు టౌన్ లీగల్ సెల్ ప్రెసిడెంట్ కె.గోపాలకృష్ణ, న్యాయవాదులు పాల్గొన్నారు.



న్యాయవాదులకు చెక్కు అందిస్తున్న కలెక్టర్ మాధవీలత

## సేవా మిత్రలకు నగదు ప్రోత్సాహం

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం రూరల్

నిబద్ధతతో పనిచేసే సేవా మిత్రలకు రాష్ట్ర ప్రభుత్వం నగదు ప్రోత్సాహం అందిస్తుందని కలెక్టర్ డాక్టర్ కె.మాధవీలత తెలిపారు. సోమవారం కలెక్టరేట్‌లో జరిగిన కార్యక్రమంలో గోకవరం సిహెచ్‌సికి చెందిన సేవా మిత్రా డి.కాశీవిశ్వనాథ్‌కి ఆమె రూ.5వేల నగదు పురస్కారం అందించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాధవీలత మాట్లాడుతూ, ప్రతి ఒక్క నెట్ వర్క్ ఆసుపత్రిలో పనిచేసే ఆరోగ్య సేవా మిత్రలు విధులను బాధ్యతతో నిర్వర్తించాలని కోరారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో పనిచేసే ఆరోగ్య మిత్రాలు వైద్య సేవల కోసం వచ్చే రోగుల వివరాలు ఆరోగ్యశ్రీ కింద నమోదు చెయ్యడం ద్వారా ఆయా ఆసుపత్రుల అభివృద్ధి కోసం కూడా తమ వంతు బాధ్యత నిర్వర్తించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జెసి ఎన్.తేజ్‌భరత్, జిల్లా ఆరోగ్యశ్రీ ఆసుపత్రుల కో-ఆర్డినేటర్ డాక్టర్ పి.ప్రియాంక, డిఎంహెచ్ఒ డాక్టర్ కె.వెంకటేశ్వరరావు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# ఉత్సాహంగా వెయిట్ లిఫ్టింగ్ పోటీలు

ప్రజాశక్తి - రాజానగరం

ఆదికవి నన్నయ యూనివర్సిటీలో జరుగుతున్న సౌత్ అండ్ వెస్ట్ ఇంటర్ యూనివర్సిటీ వెయిట్ లిఫ్టింగ్ పోటీలు సోమవారం మూడో రోజుకు చేరుకున్నాయి. మెన్ విభాగంలో 73, 81, 89 కేజీల కేటగిరీల్లో, ఉమెన్ విభాగంలో 64, 71, 76, 81, 87 కేజీల కేటగిరిల్లో పోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో మెన్ విభాగం నుంచి 73 కేజీ కేటగిరిలో మహాత్మా గాంధీ యూనివర్సిటీ ఆర్.శివలింగేశ్వరసాయి, తిరువళ్లూర్ యూనివర్సిటీ మనోబాల, సావిత్రిబాయి పూలే పూణే యూనివర్సిటీ వదర్ మహదేవ్ మొదటి మూడు స్థానాల్లో విజేతలుగా నిలిచారు. 81 కేజీ కేటగిరిలో యూనివర్సిటీ ఆఫ్ కేలికట్ స్కిషన్ పాల్, ఎస్ఆర్ఎం ఇన్స్టిట్యూట్ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ ఎస్.కృష్ణభారతి, ఆచార్య నాగార్జున యూనివర్సిటీ కెవి.శ్రీరామ్ విజేతలుగా నిలిచారు. 89 కేజీ కేటగిరిలో కానూర్ యూనివర్సిటీ జానీస్ అబ్బాస్, సావిత్రిబాయి పూలే యూనివర్సిటీ పూణె దిసాలి అబిజిత్ అంకుష్, తమిళనాడు ఫిజికల్ ఎడ్యుకేషన్ ఎ.దినేష్ మొదటి స్థానాలను కైవసం చేసుకున్నారు. ఉమెన్ విభాగంలో 64 కేజీల కేటగిరిలో ఆంధ్ర యూనివర్సిటీ ఎస్.పల్లవి, మంగుళూర్ యూనివర్సిటీ మంగళగంగోత్రి కౌషిక ఎల్, యోగి వేమన యూనివర్సిటీ ఎస్.మెహబూబ్ చంద్ మొదటి మూడు స్థానాలలో విజేతలుగా నిలిచారు. 71 కేజీల కేటరిగిలో కాకతీయ యూనివర్సిటీ ఎం.అనూష, ఆచార్య నాగార్జున యూనివర్సిటీ బి.నాని, శివాజీ యూనివర్సిటీ కొల్హాపూర్ సలున్క ప్రజక్త మధుకర్ విజేతలుగా నిలిచారు. 76 కేజీల కేటగిరిలో సావిత్రిబాయి పూలే, పూనే యూనివర్సిటీ మానేతప్తి సంజై, కాకతీయ యూనివర్సిటీ వి.సాహితీ, మంగుళూర్ యూనివర్సిటీ మంగళగంగోత్రి యశశ్విని బండారి విజేతలుగా నిలిచారు. 81 కేజీల కేటగిరిలో ఆంధ్ర యూనివర్సిటీ సిహెచ్.శ్రీలక్ష్మి, యూనివర్సిటీ కాలికట్ అంజన శ్రీజిత్, సావిత్రిబాయి పూలే యూనివర్సిటీ పూణే పవర్ వైష్ణవి సంతోష్ లు విజేతలుగా నిలిచారు. 87 కేటగిరిలో సావిత్రిబాయి పూలే యూనివర్సిటీ పూణే కేదర్ యోగిత జగన్నాథ్, యూనివర్సిటీ ఆఫ్ కాలికట్ ప్రతిభ కుమారి ఎంపి, ఆంధ్రయూనివర్సిటీ వై. చైత్నకుమారి మొదటి మూడు స్థానాల్లో విజేతలు నిలిచారు. సాయంత్రం యూనివర్సిటీ కన్వెన్షన్ సెంటర్లో ఏర్పాటు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ ఆకట్టుకున్నాయి.

విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శన

# రైతు వెన్ను విరుస్తున్న జగన్ సర్కారు

**సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యురాలు అక్కినేని వనజ**

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం

రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి రైతు వెన్నుముకను విరుస్తున్నారని, రైతుల కోసం ఏర్పాటు చేశామంటున్న ఆర్‌బికెలు భరోసా ఇవ్వడం లేదని సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యులు అక్కినేని వనజ అన్నారు. తుపానుతో రైతులు తీవ్రంగా నష్టపోయారని, రాష్ట్ర ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరిని నిరసిస్తూ ఈ నెల 13న రాజమహేంద్రవరం సబ్ కలెక్టర్ కార్యాలయం వద్ద అఖిలపక్ష పార్టీలు, రైతు సంఘాల ఆధ్వర్యంలో ధర్నా నిర్వహిస్తున్నట్లు ఆమె తెలిపారు.

రౌండ్ టేబుల్ సమావేశంలో మాట్లాడుతున్న వనజ

సోమవారం స్థానిక సిపిఐ కార్యాలయంలో ఆ పార్టీ జిల్లా కార్యదర్శి తాటిపాక మధు అధ్యక్షతన రౌండ్ టేబుల్ సమావేశం జరిగింది. ఈ సమావేశానికి టిడిపి నుంచి ఆదిరెడ్డి అప్పారావు, రెడ్డి మణి, కాశీ నవీన్‌కుమార్, కాంగ్రెస్ పార్టీ నుంచి బాలేపల్లి మురళీధర్, ఐఎఎల్ రాష్ట్ర అధ్యక్షులు ముప్పాళ్ల సుబ్బారావు, సిపిఎం నుంచి బి.పవన్, న్యూ డెమోక్రసీ పార్టీ నుంచి చీకట్ల వెంకటేశ్వరరావు, కె.జోజి, బిఎస్‌పి నుంచి రఘు, ఆర్‌పిఐ నుంచి ప్రసాద్, రైతు సంఘాల నుంచి పి.నాగేశ్వరరావు హాజరయ్యారు.

అక్కినేని వనజ మాట్లాడుతూ రాష్ట్రంలో తుపాను తీవ్రతపై కేంద్రం రైళ్లను, విమానాలను సైతం రద్దు చేసిందన్నారు. కానీ ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి రైతు భరోసా కేంద్రాలకు ఎటువంటి హెచ్చరికలు జారీ చేయలేదన్నారు. ఫలితంగా రైతాంగం తీవ్రంగా నష్టపోయిందన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 20 లక్షల ఎకరాలకు పైగా నష్టం వాటిల్లిందన్నారు. పలుచోట్ల ఇళ్లు కూడా కూలిపోయాయన్నారు. వేలాది విద్యుత్ స్తంభాలు పడిపోయాయన్నారు. ఇంత జరుగుతున్నా ముఖ్యమంత్రి సాయం కోసం కేంద్రాన్ని డిమాండ్ చేయడం గాని, బాధితులను పరామర్శించడం గాని చేయలేదన్నారు. తుపానును జాతీయ విపత్తుగా ప్రకటించాలని కేంద్రాన్ని కోరకపోవడం దారుణమన్నారు. ఇటువంటి ముఖ్యమంత్రిని వచ్చే ఎన్నికల్లో ఇంటికి సాగనంపాలని ఆమె పిలుపునిచ్చారు. రాష్ట్రానికి రూ.1000 కోట్లు తక్షణ సాయం కేంద్రం ప్రకటించాలన్నారు. రాష్ట్రంలో తక్కువ వర్షపాతం నమోదైన 470 మండలాలను కరువు మండలాలుగా ప్రకటించాలని డిమాండ్ చేశారు. టిడిపి మాజీ ఎంఎల్‌సి ఆదిరెడ్డి అప్పారావు మాట్లాడుతూ ఈ ప్రభుత్వానికి మద్యం, ఇసుక మాఫియా, భూకబ్జాలపై ఉన్న శ్రద్ధ రైతులపై లేదని విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ నగర అధ్యక్షులు బాలేపల్లి మురళీధర్ మాట్లాడుతూ నష్టపోయిన అన్ని పంటలకు పంటల బీమాను వర్తింపజేయాలన్నారు. రైతులు, కౌలురైతుల రుణాలను మాఫీ చేయాలని, రెండో పంటకు రుణాలు, విత్తనాలు ఇవ్వాలన్నారు. ప్రముఖ న్యాయవాది ముప్పాళ్ల సుబ్బారావు మాట్లాడుతూ రాష్ట్రంలో తుపాను నష్టంపై కేంద్ర ప్రభుత్వానికి నివేదిక ఇవ్వడంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలమైందన్నారు.

సిపిఎం నగర కార్యదర్శి బి.పవన్ మాట్లాడుతూ రాజానగరం నియోజకవర్గంలో కాలువలు పూడిక తీయకపోవడం వల్ల నష్టం ఎక్కువగా జరిగిందన్నారు. చాలా చోట్ల ఇదే పరిస్థితి ఉందన్నారు. ఆర్‌బికెలు వైసిపి కేంద్రాలుగా మారాయి తప్ప రైతులకు ఉపయోగపడట్లేదన్నారు. సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ నాయకులు చీకట్ల వెంకటేశ్వరరావు, డెమోక్రసీ నాయకుల కె.జోజి మాట్లాడుతూ తడిసిన, మొలకెత్తిన ధాన్యాన్ని, పత్తి, మిర్చి పంటలను ఎటువంటి నిబంధనలు లేకుండా ప్రభుత్వం కొనుగోలు చేయాలన్నారు.

ఈ సమావేశంలో సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి కుండ్రపు రాంబాబు, నగర కార్యదర్శి వి కొండలరావు, జట్టు సంఘం ప్రధాన కార్యదర్శి సప్ప రమణ, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు చింతలపూడి సునీల్ ,తోట లక్ష్మణ్, కే శ్రీనివాస్, టిడిపి నాయకులు సంసాని ప్రసాద్, శ్రీరామచంద్రమూర్తి ,విజయ్ కుమార్, మహిళా సమైక్య జిల్లా కో-కన్వీనర్ ఎం.ముత్యాలు, సేపేని రమణమ్మ, పార్టీ సీనియర్ నాయకులు నల్ల ం ా వ ా ం ా వ ు త ా ద ి త ా ం ా ల ు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో ఇద్దరికి గాయాలు

ప్రజాశక్తి - దేవరపల్లి

దేవరపల్లి మండలం యర్నగూడెం వద్ద జాతీయ రహదారిపై రోడ్డు సోమవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఇద్దరు గాయపడ్డారు. గుంటూరు నుంచి అన్నవరం వెళ్తున్న టెంపో వాహనం అదుపుతప్పి ట్యాంకర్‌ను ఢీకొనడంతో ఈ ప్రమాదం జరిగింది. స్థానికులు అందించిన సమాచారం మేరకు ఘటన స్థలానికి చేరుకున్న 108 సిబ్బంది గాయపడిన వారిని చికిత్స నిమిత్తం ఆస్పత్రికి తరలించారు. వారి వివరాలు తెలియాల్సి ఉంది.

## పంటను ధ్వంసం చేసిన 34 మందిపై కేసు

ప్రజాశక్తి - గోపాలపురం

కోర్టు ఆదేశాలను ధిక్కరించి ఇద్దరు రైతుల పంటలను ధ్వంసం చేసిన 34 మందిపనై కేసు నమోదు చేశామని ఎస్ఐ కె.సతీష్‌కుమార్ తెలిపారు. మండలంలోని భీమోలులో ఆదివారం కొంత మంది పంటలను ధ్వంసం చేసిన విషయం విదితమే. యజమానుల ఫిర్యాదు మేరకు పంట ధ్వంసానికి పాల్పడిన 34మందిపై కేసులు నమోదు చేశామన్నారు. రూ.5లక్షలు నష్టం వాటిల్లినట్టు ఫిర్యాదులో పేర్కొన్నారని తెలిపారు.

పరామర్శిస్తున్న మాజీ ఎంఎల్ఎ రౌతు

## తిరుమలరావుకు రౌతు పరామర్శ

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం

పితృ వియోగంతో బాధపడుతున్న తిరుమల విద్యాసంస్థల అధినేత నున్న తిరుమలరావు కుటుంబాన్ని మాజీ ఎంఎల్ఎ రౌతుసూర్యప్రకాశరావు సోమవారం పరామర్శించారు. తిరుమలరావు తండ్రి నున్న చంద్రశేఖర్ ఇటీవల మృతి చెందారు. ఈ నేపథ్యంలో రౌతు పరామర్శించారు. చంద్రశేఖర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. మృతికి సంతాపం తెలిపారు. కుటుంబ సభ్యులకు సానుభూతిని ప్రకటించారు. అలాగే సత్తిబాబు చౌదరి, తలుపూరి ప్రసాద్ ఆయన్ని పరామర్శించారు.

## ఎస్‌పి స్పందనకు 42 ఫిర్యాదులు

ప్రజాశక్తి -రాజమహేంద్రవరం

జిల్లా పోలీస్ కార్యాలయంలో ఎస్‌పి పి.జగదీష్ నిర్వహించిన స్పందనకు 42 ఫిర్యాదులు అందాయి. జూమ్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లాలో అన్ని పోలీస్ స్టేషన్ల ఇన్‌స్పెక్టర్లు, సబ్ ఇన్‌స్పెక్టర్లు, డిఎస్‌సిలు పాల్గొన్నారు. వారి సమక్షంలో ఎస్‌పి ఫిర్యాదులను స్వీకరించారు. వెంటనే నేరుగా సంబంధిత స్టేషన్ అధికారులతో మాట్లాడారు. సమస్యలను చట్ట పరిధిలో పరిష్కరించి, సత్వరమే న్యాయం చేయాలని ఆదేశించారు. ఈ స్పందనలో అడిషనల్ ఎస్‌పి(లా అండ్ ఆర్డర్) ఎం.రజని, అడిషనల్ ఎస్‌పి(అడ్మిన్) ఎస్ఆర్.రాజశేఖర్‌రాజు తదితరులు పాల్గొన్నారు.

చెత్తడబ్బాలు పంపిణీ చేస్తున్న కలెక్టర్ మాధవీలత

## చెత్త రహిత జిల్లాగా తీర్చి దిద్దుదాం..

**కలెక్టర్ డాక్టర్ కె.మాధవీలత**

ప్రజాశక్తి- రాజమహేంద్రవరం రూరల్

జిల్లాను చెత్త రహిత జిల్లాగా తీర్చి దిద్దేందుకు ప్రతి ఒక్కరూ స్వచ్ఛతను పాటించాలని, ఈ మేరకు అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని కలెక్టర్ కె.మాధవీలత సూచించారు. కలెక్టరేట్‌లో జిల్లా పంచాయితీ కార్యాలయం ద్వారా పంపిణీ చేయనున్న 4 లక్షల తడి, పొడి చెత్త డబ్బాల పంపిణీ కార్యక్రమాన్ని జెసి, ఇతర అధికారులతో కలిసి ఆమె ప్రారంభించారు. అనంతరం మహిళలకు తడి, పొడి చెత్త డబ్బాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడారు. అధికారులు ఇంటింటా తడి, పొడి చెత్త సేకరణపై ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. చెత్తను వేర్వేరుగా సేకరించడానికి ప్రతి ఇంటికీ రెండు డబ్బాలను పంపిణీ చేస్తున్నామన్నారు. తడి చెత్తతో కంపోస్టు ఎరువు తయారు చేసి మొక్కలకు ఉపయోగించవచ్చన్నారు. పొడి చెత్తను రీసైక్లింగ్ ప్రక్రియ ద్వారా తిరిగి ఉపయోగించుకోవడంపై ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో జెసి ఎన్.తేజ్‌భరత్, డిపిఒ జెవి.సత్యనారాయణ, బిసి సంక్షేమ అధికారి పి.రమేష్, డిఎస్ఒ పి.విజయభాస్కర్ తదితరు పాల్గొన్నారు.

## రఘుదేవపురంలో గడప గడపకూ...

ప్రజాశక్తి - సీతానగరం

రఘుదేవపురంలో సోమవారం గడపగడపకూ మన ప్రభుత్వం కార్యక్రమాన్ని ఎంఎల్ఎ జక్కంపూడి రాజా నిర్వహించారు. తొలుత శివాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఎస్‌సి కాలనీలో చర్చిని సందర్శించి ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఈ సందర్భంగా జక్కంపూడి రాజా మాట్లాడుతూ జగనన్న ప్రభుత్వంలో ప్రజలకు,ప్రభుత్వానికి మధ్య దళారీ వ్యవస్థ లేకుండా,అర్హత కలిగిన ప్రతి ఒక్క పేదవారికి సంక్షేమ పథకాలను అందిస్తున్న ఏకైక ప్రభుత్వం జగనన్న ప్రభుత్వమే అన్నారు. రఘుదేవపురంలో రూ.8 కోట్లతో సిహెచ్‌సి నిర్మాణానికి అన్ని చర్యలు చేపడుతున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైసిపి మండల కన్వీనర్ గంటా శ్రీను, ఎంపిపి గుర్రాల జ్యోత్స్న, చళ్లమళ్ల సుజీరాజు, పట్టపగలు విష్ణుప్రసాద్, గెద్దాడ త్రిమూర్తులు, ఇందుగుమిల్లి చంద్ర లీల, పాలచర్ల అచ్యుతరామయ్య, తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులతో టీమ్ స్పిరిట్ ప్రతినిధులు

## టీమ్ స్పిరిట్ ఆధ్వర్యంలో పరీక్ష సామగ్రి పంపిణీ

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం

స్థానిక లాలా చెరువు నగర పాలక సంస్థ పాఠశాలలో పదోతరగతి విద్యార్థులు 171 మందికి టీమ్ స్పిరిట్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో రైటింగ్ ప్యాడ్స్, పెన్నులు, స్కేలు తదితర పరీక్ష సామగ్రిని సోమవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా 'టీమ్ స్పిరిట్' అధ్యక్షులు రాచేపల్లి పృథ్వీరాజ్ మాట్లాడారు. పదో తరగతి విద్యార్థులు రాబోయే పబ్లిక్ పరీక్షల్లో మంచి మార్కులు సాధించాలనే ఉద్దేశ్యంతో వారికి అవసరమైన పరీక్ష సామగ్రిని అందించామన్నారు. పేద విద్యార్థుల తమ సంస్థ తరుపున సాయం అందిస్తామన్నారు. అవసరమైన వారు 9573691699, 6303829889 నెంబర్లను సంప్రదించాలన్నారు. ఈ కార్యక్రమంలో సంస్థ సెక్రెటరీ పోలిపల్లి సుబ్రహ్మణ్యేశ్వరరావు, సభ్యులు సూరజ్, హేమంత్, రాజేష్, రామ్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా హెచ్ఎం వారికి కృతజ్ఞతలు తెలిపారు.

## భూమిని నిజమైన లబ్ధిదారులకు అందించాలి

ప్రజాశక్తి - గోపాలపురం

మండలంలోని భీమోలు గ్రామంలోని రూ.1,200 కోట్లు విలువ చేసే 346.35 ఎకరాల భూమిని భూస్వాముల నుంచి విడిపించి నిజమైన లబ్ధిదారులైన పట్టాదారులకు అందించి న్యాయం చేయాలని దళిత నాయకులు డిమాండ్ చేశారు. సోమవారం గోపాలపురం తహశీల్దార్ కార్యాలయం వద్ద నిరవధిక నిరసన దీక్ష చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బీమోలు గ్రామ తాలూకా ఎకరాల భూమి 1975లో ల్యాండ్ సీలింగ్ చట్ట ప్రకారం ప్రభుత్వం భూస్వాముల నుంచి స్వాధీనం చేసుకుని అర్హత కలిగిన 140 మంది లబ్ధిదారులకు పంటించిందన్నారు. ఈ మేరకు పట్టాలు సైతం ఇచ్చారన్నారు. పలువురు అండదండలతో పట్టాదారులకు అన్యాయం జరుగుతుందన్నారు. ఇటీవల ఈ భూములకు సంబంధించిన రెవెన్యూ రికార్డులో బినామీ కౌలుదార్ల పేర్లతో మ్యూటేషన్ చేయించుకున్నట్లు తెలిపారు. పెత్తం దారుల అక్రమాలను కండిస్తూ పట్టాదారులకు న్యాయం చేయాలన్నారు. ఈ భూముల విషయంలో సిఐడి విచారణ జరిపించాల న్నారు. ఈ కార్యక్రమంలో దళిత సంఘాల నాయకులు సాలి వేణు, కొడవటి బుజ్జిబాబు, కొడమంచిలి రమణ, పట్టాదారులు కాకులపాటి వెంకట్రావు, పెనుమాక సుబ్బారావు, వేములూరి రామారావు, వీర్లగడ్డ నరేంద్ర, కాకుల పాటి పెద్ద శ్రీను, వేములూరు దుర్గమ్మ, కడిమి చిట్టమ్మ, కొడమంచిలి రమణ, మోహన్ తదితరులు పాల్గొన్నారు.

## నూతన వేతన ఒప్పందం అమలు చేయాలి

ప్రజాశక్తి - యానాం

యానాం రైస్ మిల్ కార్మికులకు నూతన వేతన ఒప్పంద అమలు చేయాలని సిఐటియు జిల్లా కార్యదర్శి జి.దుర్గా ప్రసాద్ డిమాండ్ చేశారు. సోమవారం అసిస్టెంట్ లేబర్ ఇన్‌స్పెక్టర్‌ను సిఐటియు ఆధ్వర్యంలో కార్మికులు కలిసి వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా దుర్గాప్రసాద్ మాట్లాడుతూ రెండేళ్ల కాలపరిమితితో చేసుకున్న ఒప్పందం ఈ నెల ఒకటో తేదీతో ముగిసిపోయిందని తెలిపారు. నూతన వేతన ఒప్పందం చేయాలని యాజమాన్యంను కోరి 25 రోజులు గడిచినా స్పందించడం లేదన్నారు. యానాంలో కార్మికుల పరిస్థితి చాలా దారుణంగా ఉందని, ఏ ఒక్క పరిశ్రమలోనూ కనీస వేతనాలు అమలు కావడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. కొన్ని పరిశ్రమలు స్థానికులకు ఉపాధి అవకాశాలు కల్పించడం లేదని, స్థానికులకు ఉపాధి కల్పించకపోతే సిఐటియు ఆధ్వర్యంలో పోరాటం చేస్తామని హెచ్చరించారు. తమ వినతిపై అసిస్టెంట్ లేబర్ ఇన్‌స్పెక్టర్ సానుకూలంగా స్పందించారని, త్వరలోనే యాజమాన్యానికి, కార్మికులకు జాయింట్ మీటింగ్ ఏర్పాటు చేసి సమస్యకు పరిష్కారం జరిగేలా చూస్తానని హామీ ఇచ్చారన్నారు. ఈ కార్యక్రమంలో సలాది నాగబాబు, త్రికోటి శీను, దాసరి రాజు, కొప్పిశెట్టి సూరిబాబు, కొప్పిశెట్టి నాగేశ్వరరావు, యాళ్ల సత్తిబాబు తదితరులు పాల్గొన్నారు.

## కిడ్నీ బాధిత చిన్నారికి ఆర్థిక సాయం

ప్రజాశక్తి- కడియం

కడియం మేకల దిబ్బ ప్రాంతానికి చెందిన మండా దుర్గాప్రసాద్, దేవి దంపతుల కుమార్తె రమ్యశ్రీ పదేళ్లుగా కిడ్నీ సంబంధిత వ్యాధితో బాధపడుతోంది. విషయం తెలుసుకున్న వైసిపి రూరల్ కో ఆర్డినేటర్ చందన నాగేశ్వర్ చిన్నారి రమ్యశ్రీ వైద్యానికి రూ.5వేల సాయం అందించారు. ప్రతి నెలా వ్యక్తిగతంగా రూ.5వేలు ఇస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పలువురు వైసిపి నాయకులు పాల్గొన్నారు.

## విజ్ఞతతో మాట్లాడాలి : గిరజాల

ప్రజాశక్తి-కడియం

తన ఉనికి ప్రశ్నార్థకంగా మారుతుండడంతో ఎంఎల్ఎ గోరంట్ల బుచ్చియ్య చౌదరి విజ్ఞత కోల్పోయి మాట్లాడుతున్నారని వైసిపి రాష్ట్ర కార్యదర్శి, గిరజాల వీర్రాజు(బాబు) పేర్కొన్నారు. సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి ఎవరో ప్రజలకు తెలియడం లేదని, ఎక్కడా ఆయన రైతులకు అందుబాటులో లేరని కాకాని గోవర్ధన రెడ్డిని, ఈ ప్రభుత్వాన్ని, బుచ్చియ్య విమర్శించటం హాస్యాస్పదంగా ఉందన్నారు. రూరల్ నియోజకవర్గంలో ప్రజలకు బుచ్చియ్య ఎంత అందుబాటులో ఉంటున్నారో అందరికీ ఎరుకేనని ఎద్దేవా చేశారు. గత టిడిపి, ప్రస్తుత వైసిపి ఆధ్వర్యంలో రూరల్ నియోజకవర్గంలో రైతాంగానికి అందిన ప్రభుత్వ సాయాన్ని చర్చించడానికి సిద్ధంగా ఉన్నారా? అని ఆయన గోరంట్లను ప్రశ్నించారు.

## అర్జీలు పునరావృతం కాకుండా చూడాలి

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం రూరల్

స్పందనలో వచ్చిన అర్జీలు పునరావృతం కాకుండా చూడాలని కలెక్టర్ డాక్టర్ కె.మాధవీలత అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన స్పందన కార్యక్రమంలో జెసి తేజ్‌భరత్, డిఆర్ఒ జి.నరసింహులుతో కలిసి ఆమె అర్జీలు స్వీకరించారు. మొత్తం 197 అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాధవీలత మాట్లాడారు. అర్జీలను క్షేత్ర స్థాయిలో క్షుణ్ణంగా పరిశీలించి పారదర్శకంగా విచారణ చేయాలన్నారు. అర్జీదారుడు సంతృప్తిచెందేలా నిర్ణీత కాలవ్యవధిలో సమస్యను పరిష్కరించాలనన్నారు. అర్జీల పరిష్కారంపై ఆర్‌డిఒలు ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో కార్యక్రమంలో పర్యాటక శాఖ ప్రాంతీయ సంచాలకులు వి.స్వామినాయుడు, ట్రైనీ డిప్యూటీ కలెక్టర్లు ఎం.భానుప్రకాష్‌రెడ్డి, పి.సువర్ణ, డిఎంహెచ్ఒ డాక్టర్ కె.వెంకటేశ్వరరావు, డిసిహెచ్ఒ డాక్టర్ ఎం.సనత్‌కుమారి, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి ఎస్.మాధవరావు పాల్గొన్నారు.

## పేద రైతులకు భూపట్టాల పంపిణీ

ప్రజాశక్తి-కడియం

భూములేని నిరుపేద రైతులకు సర్వ హక్కులు కల్పించింది జగనన్న ప్రభుత్వమేనని వైసిపి రాజమహేంద్రవరం రూరల్ కో-ఆర్డినేటర్ చందన నాగేశ్వర్ అన్నారు. అసైన్డ్ భూములు, ఇనాం భూములు, లంక భూములలో పేద రైతు కుటుంబాలకు వైసిపి రాష్ట్ర కార్యదర్శి గిరజాల బాబు, వైసిపి మండల అధ్యక్షుడు యాదల సతీష్‌చంద్రస్టాలిన్ ఆధ్వర్యంలో వేమగిరి లంక భూములలో 458 పట్టాలు, కడియపులంకలో 762 ఇనాం పట్టాలు, వేమగిరిలో ఇనాం పట్టాలు 35, వీరవరంలో 250 పట్టాలు, కడియం అసైన్డ్ భూములు పట్టాలు 16 మందికి చందన నాగేశ్వర్ చేతుల మీదుగా సోమవారం అందించారు. ఈ సందర్భంగా జరిగిన సభలో చందన మాట్లాడుతూ నిషేధిత భూములకు ప్రభుత్వం చట్టబద్ధత కల్పించడం ఎంతో శుభపరిణామమన్నారు. ఇప్పటికే రాష్ట్రంలో రెండు విడతలుగా రీ సర్వే పూర్తి చేసి రైతులకు జగనన్న శాశ్వత భూ రక్షణ పథకం, చుక్కల భూములపై హక్కులు కల్పించారన్నారు. రైతులు పండించిన పంటకు గిట్టుబాటు ధరలు కల్పిస్తూ రైతు భరోసా ఇస్తామన్నారు. ప్రభుత్వానికి ప్రతి ఒక్కరూ సహకరించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. గిరజాల బాబు, స్టాలిన్ మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా ఇప్పటికే జగన్ సర్కార్ భూ పంపిణీ చేసిన భూములపై సర్వ హక్కులు కల్పించిందన్నారు. కొత్తగా భూముల అసైన్మెంట్ భూమి లేని దళిత, బడుగు, బలహీన వర్గాలకు, పేదలకు అందిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో జెసిఎస్ మండల ఇన్‌ఛార్జి తాడాల చక్రవర్తి, దేవాంగ కార్పొరేషన్ డైరెక్టర్ దొంతంశెట్టి వీరభద్రయ్య, దుళ్ల సర్పంచ్ కొండపల్లి పట్టియ్య, నాయకులు బత్తుల రాము, కొత్తపల్లి వెంకటేశ్వర్, ఈలి గోపాలం, సాపిరెడ్డి కామేష్, హరిశ్చంద్ర, బట్టు చిన్ని, తిరుమలశెట్టి శ్రీను, ఎంపిడిఒ రత్నకుమారి, తహశీల్దా సుజాత పాల్గొన్నారు.

పట్టాలు పంపిణీ చేస్తున్న చందన నాగేశ్వర్

## తెలుగు మహాసభ ఆహ్వాన పత్రిక ఆవిష్కరణ

ప్రజాశక్తి -దేవరపల్లి

దేవరపల్లి ఎంఎల్ఎ క్యాంపు కార్యాలయంలోఎంఎల్ఎ తలారి వెంకట్రావు చేతుల మీదుగా రాజమహేంద్రవరంలోని జరిగే 2వ ప్రపంచ తెలుగు మహాసభ ఆహ్వాన పత్రికను ఆవిష్కరించారు. ఎంఎల్ఎ మాట్లాడుతూ తెలుగు భాష వైభవాన్ని పెంపొందించేందుకు పిలుపు నిచ్చారు. ఈ సందర్భంగా గోపాలపురం నియోజ కవర్గ సంచాలకులు అంబటి శ్రీనివాసరావు మాట్లాడుతూ ఆంధ్ర సారస్వత పరిషత్ కార్యక్రమాలను పెద్ద ఎత్తున ప్రచారం చేస్తామని, తెలుగు భాషను కాపాడు కుంటామని, తెలుగు భాషలోని వివిధ సాహిత్య ప్రక్రియలను విద్యార్థులకు శిక్షణ ఇవ్వడానికి కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప సంచాలకులు బండి సూర్య ప్రకాష్ రావు, కేసిరాజు రాజకుమార్, గన్నమని వెంకటేశ్వరరావు, ఎంపిపి కె.దుర్గారావు, ఎఎంసి చైర్మన్ జనార్ధన్‌రావు, పప్పురామారావు పాల్గొన్నారు.

**CHANGE OF NAME**

My Old name is **ESWARI BAI GADDISETTI** and my Changed / New name is **VATTURI EESWARI.**

**VATTURI EESWARI,** W/o.Vatturi Srinivas Rao, D.No.3-254, Palangi, Undrajavaram Mandal - 534216, E.G.Dist., A.P.

**మహారాజశ్రీ 3వ అదనపు జిల్లా జడ్జివారి కోర్టులో : కాకినాడ**

**I.A. No. 4986/2020**
**in A.S.S.R. No. 1529/2020**

Between :
**PANDIRI RAMU** ...Petitioner / Appellant
and
**N. SURYA RAO & OTHERS** ...Respondents / Respondents

3rd Respondent :
**Ganta Satyavathi**
W/o. Venkanna Dora, Aged 32 Years, Housewife, D.No. 3-17R/6, Venkatapuram Village, Kirlampudi Mandal.

పై నెంబరు అప్పీలు / పిటీషన్లలో పిటీషనరు/Appellant దాఖలు చేసిన అప్పీలు వగైరా గ్రంథంలో నోటీసులు తీసుకొనకుండా 3వ రెస్పాండెంట్ కాలయాపన చేయుటచే శ్రీ కోర్టువారు ఉత్తర్వులుమేరకు ఈ ప్రకటన జారీచేయడమైనది. 3వ రెస్పాండెంట్ **ది. 27-12-2023వ తేదీన ఉదయం గం. 10-30 ని॥లకు** శ్రీ కోర్టువారి ఎదుట స్వయంగా గానీ, వకీలు ద్వారా గానీ ఆక్షేపణలు ఉన్న యెడల తెలియపరచుకొనవలెను. లేని యెడల మీ పరోక్షంలో తీర్మానించడమైనది.

**అవసరాల నాగరాజు,** B.Sc., B.L., అడ్వకేట్
డో.నెం. 8-13-9/23, Srya బిల్డింగ్, ప్రతాప్ నగర్, కాకినాడ.
కాకినాడ. ది.11-12-2023 సెల్: 99128 41155

**IN THE COURT OF THE FIRST ADDITIONAL JUNIOR CIVIL JUDGE : TANUKU**

**O.S. 218 / 2022**

**Between :**
**Plaintiff : కొరకూటి రామదాసు**
మరియు
**Defendants : గన్ని శివరామకృష్ణ వగైరాలు**

**Plaintiff తరుపున వేయించిన ప్రకటన**

సదరు పై నెంబరు ప్రోనోటు దావాలో ప్రతివాది చనిపోయినందున 2 టు 4 ప్రతివాదులు అయిన **గన్ని అలియాస్ వాకలపూడి అనిత, భర్త. శివరామకృష్ణ,** లెక్చరర్, రెండంతస్తుల బిల్డింగు అప్‌స్టైర్ పోర్షన్, ఈ.టి.వి రాజు ఇంటి వెనుక వీధి, వెంకట నారాయణ నగర్, పాలంగి, ఉండ్రాజవరం మండలం, తూ.గో.జిల్లా. **3వ ప్రతివాది : గన్ని మోహిత్, తండ్రి. శివరామకృష్ణ,** మైనర్, **4వ ప్రతివాది : గన్ని బాబు, తండ్రి. శివరామకృష్ణ,** మైనర్, 3, 4 ప్రతివాదులు మైనర్ల గార్డియన్ తల్లి, **2వ ప్రతివాది : గన్ని అలియాస్ వాకలపూడి అనిత, భర్త. శివరామకృష్ణ,** లెక్చరర్, రెండతస్తుల బిల్డింగు అప్‌స్టైర్ పోర్షన్, ఈ.టి.వి రాజు ఇంటి వెనుక వీధి, వెంకట నారాయణ నగర్, పాలంగి, ఉండ్రాజవరం మండలం, తూ.గో.జిల్లా అనువారికి ఇందుమూలముగా తెలియజేయునది ఏమనగా పై నెంబరు దావాలో ఎన్ని పర్యాయములు మీకు సమన్లు కట్టిననూ అమలు కానందుకు శ్రీ కోర్టువారి ఉత్తర్వుల పై ఈ ప్రకటన ద్వారాగా మీకు తెలియజేయునది - మీరు **ది 24.01.2024 సం.రం తేదీన** పై కోర్టు వారి ఎదుట ఉదయం గం.10-00 లకు స్వయంగా గాని, ప్లీడరు ద్వారాగా గాని హాజరై పై నెంబరు దావాలో మీ తాలూకా ఆక్షేపణలు తెలియజేసుకొనవలసినదిగాను లేనిచో మీ పరోక్షమందు తీర్మానించబడునని మీకు తెలియజేయడమైనది.

కె.ఎస్. వెంకటేశ్వర్లు, అడ్వకేట్, తణుకు.
**తణుకు**
**తేది.09.12.2023 ఫోన్ : 91333 01921**

**ప్రకటన**

**మహారాజశ్రీ కొవ్వూరు ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జివారి కోర్టులో**

**EP 21/2021 - O.S. 258/2013**

**Between:**
**శ్రీ అమామ్ కోటేశ్వర రావు - DHR / వాది**
**Vs**
**1) శ్రీ ఉన్నమట్ల ఏసురత్నం (Died)**
**2) శ్రీమతి ఉన్నమట్ల సౌభాగ్యం (Died)**
**3) శ్రీ ఉన్నమట్ల రాహుల్**
**4) కుమారి ఉన్నమట్ల ప్రియ అశ్విని -JDRs / ప్రతివాదులు**

పై నెంబరు **E.P.** గ్రంధములో **DHR** పిటీషన్ షెడ్యూల్ ఆస్థిని (ఇల్లు) వేలం వేయించి తన బాకీని ఇప్పించమని కోరుచూ **E.P.** దాఖలు చేసి యున్నారు. అందులో 3వ **JDR**కి కోర్టువారి ద్వారా పోస్టు ద్వారా ఎన్నిసార్లు సమన్లు పంపించినప్పటికీ సమన్లు అందుకొనియుండలేదు.

కావున **ది.06-12-2023వ తేదీ** కోర్టు వారి ఆదేశానుసారం ఈ ప్రకటన ద్వారా 3వ **JDR** కి సమన్లు పంపించడమైనది. కావున 3వ **JDR** స్వయముగా గానీ, ప్లీడరు గారి ద్వారా గానీ **ది.03-01-2024వ తేది ఉదయం 10.30 గం.లకు** పై కోర్టు వారి ఎదుట హాజరై మీ అభ్యంతరములు తెలియజేయవలసిఉన్నది. అలా చేయని యెడల పై పిటీషను యొక్క పరిహారము మీ పరోక్షమున తీర్మానము చేయుదురని కోర్టు వారి ఆదేశానుసారం 3వ **JDR** కు తెలియజేయడమైనది.

ఇట్లు
**S.V.V.సూర్య నారాయణ B.Sc., B.L.**
**అడ్వకేట్,** ఉనకరమల్లి, నిడదవోలు మండలం, తూ.గో.జిల్లా.
ప్రదేశం : కొవ్వూరు
తేదీ : 12-12-2023 సెల్ : 94409 33563, 87905 27745

**IN THE COURT OF THE 1st ADDL. JUNIOR CIVIL JUDGE : KAKINADA**

**O.S. No. 1032 of 2022**

Between :
**CANARA BANK,** Nagamallithota Branch, Kakinada rep. by its Authorized Attorney
**Jaleem Jeevanraj** ...Plaintiff
and
**DURGA KRUPA CHAYA KUMARI AND ANOTHER** ...Defendants

To,
**D1 : Druga Krupa Chaya Kumari,** W/o. D.S.S. Sunder Singh, Aged 55 Years, R/o. D.No. 63-6-20, G-4, Kavitha Apartments, Narasanna Nagar, Kakinada, Kakinada District.
**D2 : D.S.S. Sunder Singh,** S/o. D. Krupanandam, Aged 55 Years, R/o. D.No. 65-13-3/2, Dwaraka Nagar, Kakinada, Kakinada District.

In the above matter the plaintiff filed the suit against you. The Hon'ble Court pleased to order notice to you for appearance either personally or through Advocate on **20-12-2023 at 10-30 am.** Otherwise the matter will be disposed off in your absence.

**G.S.M.N. SWAMY,** B.Com, B.L.
**G.A.S.S. JYOTHI,** B.L, Advocates
KAKINADA. Cell: 9866191397

**IN THE COURT OF THE 3RD ADDL. DISTRICT JUDGE : KAKINADA**

**I.A. No. 463/2020**
**A.S.S.R. 1256/2020**

Between :
**SALADI TIRUPATHI VENAKTA SATYA SURYA PRAKASA RAO,** S/o. Veeraswamy, Hindu, Aged 58 Years, R/o. D.No. 76-4-32/4, Flat No. C2, Krishna Sai Apartments, Gandhipuram - 2, Rajahmundry. ...Petitioner / Appellant
and
**SUNKARA PALLAM RAJU,** S/o. Veera Venkata Satyanarayana, Aged 38 Years, R/o. D.No. 17-1-46/1, Parlovapeta, Kakinada. ...Respondent / Plaintiff

పై నెంబరు పిటీషనులో ప్రతివాది అయిన మీకు శ్రీ కోర్టువారి ద్వారా ఎన్నిసార్లు నోటీసులు / సమన్లు పంపిననూ మీరు తీసుకొనక కాలయాపన చేయుచున్నారు. కావున శ్రీ కోర్టువారు మీ హాజరు నిమిత్తం **ది. 20-12-2023వ** తేదీకి వాయిదా వేసినారు. ఆ రోజు **ఉదయం గం. 10-30 ని॥లకు** పై కోర్టువారి ఎదుట మీరు స్వయంగా గానీ, మీ వకీలు గారి ద్వారా గానీ హాజరయ్యి మీ యొక్క ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేని ఎడల పై పిటీషను మీ పరోక్షమున తీర్మానించబడును.
( శ్రీ కోర్టువారి ఉత్తర్వులు ప్రకారం )

**M.R. SHARIEF**
**P. SATISH KUMAR**
**N. SATYANARAYANA**
Advocates
#12-2-25, Dantuvari Street, KAKINADA. Cell: 9948666679

**ప్రకటన**

**మహారాజ శ్రీ కొవ్వూరు సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో**

**EA 35/2022, EP 180/2015, O.S. 18/2011.**

**శ్రీమతి కొండేపాటి సుజాత, ...పిటిషనర్/ DHR**
మరియు
**1) శ్రీ షేక్ చాంద్ బాషా** (Died),
**2) షేక్ ఫాతిమా బేగం వగైరా,** ...రెస్పాండెంట్స్/ **Proposed LRs**

**To :**
**రెస్పాండెంట్స్ :**
**2) Shaik Phatima Begum, W/o Chand Basha,** D.No.2-12-15, HDFC Bank Street, Nidadavole, E.G.Dist.
**3) Shaik Dariya Saheb, S/o Chand Basha,** D.No.2-12-15, HDFC Bank Street, Nidadavole, E.G.Dist.
**4) Shaik Raiba Bashi, D/o Chand Basha,** D.No.2-12-15, HDFC Bank Street, Nidadavole, E.G.Dist.
**5) Shaik Rehana Sultana, D/o Chand Basha,** D.No.2-12-15, HDFC Bank Street, Nidadavole, E.G.Dist.

పై నెంబరు EA సంగతులు తెలియజేయు నిమిత్తం 2 to 5 రెస్పాండెంట్స్ / Proposed LRs కు కోర్టు ద్వారాను మరియు రిజిస్టర్ పోస్టు ద్వారాను ఎన్ని పర్యాయాలు నోటీసులు పంపినప్పటికి సదరు 2 to 5 రెస్పాండెంట్స్ / Proposed LRs బుద్ధి పూర్వకముగా Avaid చేయుచున్న కారణంగా శ్రీ కోర్టు వారు ఉత్తర్వుల ప్రకారం పేపరు ప్రచురణ ద్వార EA సంగతులు తెలియజేయడమైనది. పై నెంబరు గ్రంధములో మీకు ఏమైనా అభ్యంతరములు వున్న యెడల ది.30-12-2023 వ తేదీన ఉదయం 10-30 ని॥లకు శ్రీ కోర్టు వారి ఎదుట మీరు స్వయంగా కానీ, ప్లీడరు గారి ద్వారా గాని హాజరై ఏమైనా ఆక్షేవణలు వున్న యెడల తెలియపర్చుకోవచ్చును. లేని యెడల వారి పరోక్షమున తీర్మానించ డ మగునని ఇందు మూలముగా తెలియజేయడమైనది.

**వాయిదా 30-12-2023.**

**ఆత్కూరి సత్యనారాయణ**
**వాది తరపు అడ్వకేట్, కొవ్వూరు**
**కొవ్వూరు** **తూ॥గో॥జిల్లా, ఆంధ్రప్రదేశ్.**
**తేది.09-12-2023. సెల్ : 98498 47197.**